27న బాబూరావు విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ శాటిలైట్ సిటీలో ఏర్పాటు చేసిన ప్రముఖ జానపద కళాకారుడు, బుర్రకథ సామ్రాట్ విభూతి బాబూరావు విగ్రహాన్ని ఈనెల 27న హోం మంత్రి తానేటి వనిత ఆవిష్కరిస్తారని విభూతి బ్రదర్స్ జానపద కళాకారుడు విభూతి లోవరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా ఎంపీ మార్గాని భరత్‌రామ్, ఎంఎల్‌ఎలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, జక్కంపూడి రాజా, వైసిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్, రుడా చైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి, బిసి నాయకులు మార్గాని నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్‌ఎ రౌతు సూర్యప్రకాశరావు, గౌడ, శెట్టిబలిజ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాలిక శ్రీను తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా జరిగే సభకు జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు అధ్యక్షత వహిస్తారన్నారు.

కొనసాగుతున్న గోదావర్రీ

- భద్రాచలం వద్ద తగ్గుముఖం
- కాటన్ బ్యారేజీ వద్ద 10.90 అడుగుల నీటిమట్టం
- ఇంకా భయంగుప్పెట్లోనే లంకలు

పెరవలి మండలం ముక్కామలలో బొప్పాయి తోటల్లోకి నీరు చేరడంతో పడవలపై పంటను తరలిస్తున్న కూలీలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

పెరుగుతూ, తగ్గుతూ గోదావరి పరనవళ్లు తొక్కుతోంది. నదీపరివాహక ప్రాంత ప్రజల్లో గుబులు రేపుతోంది. శనివారం సాయంత్రానికి భద్రాచలం వద్ద తగ్గుముఖం పట్టిన వరద ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల రాత్రికి పెరిగింది. గంట గంటకూ పెరిగడంతో ఆదివారం ఉదయం పదిగంటలకకు మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరుకంది. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి మళ్లీ నెమ్మదిగా తగ్గడం ప్రారంభమైంది. రాత్రికి 42.40 అడుగుల వద్ద నిలకడగా ఉంది. భద్రాచలం నుంచి 10.05 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు పారుతోంది. ఎగువ ప్రాజెక్టులైన ఏటూరు నాగారం, దుమ్ముగూడెం, కాళేశ్వరం ప్రాజెక్టుల నుంచి వరద ఉధృతి గంట గంటకూ పెరుగుతోంది. మరో వైపు ఆకాశం మేఘావృతం కావడంతో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఎగువ నుంచి భారీగా ఇన్‌ఫ్లో రావడంతో ధవళేశ్వరంలోని సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీకి వరద నీరు పోటెత్తుతోంది. మధ్యాహ్నం 1 గంటకు 10.50 అడుగులు, 2 గంటలకు 10.60 అడుగుల నీటిమట్టం నమోదైంది. సాయంత్రం 5 గంటల వరకూ నిలకడగా వరద ఉధృతి కొనసాగింది. అనంతరం 6 నుంచి ఏడు గంటల వరకూ 10.80, 8 గంటలకు 10.90 అడుగుల నీటిమట్టం నమోదైంది. బ్యారేజీలోని 175 గేట్ల ద్వారా 8.63లక్షల క్యూసెక్కుల నీటినిదిగువకు విడుదల చేస్తున్నారు. ధవళేశ్వరంలోని కాటన్ బ్యారేజీ మధ్య రాజమహేంద్రవరంలోని పాత బ్రిడ్జి వద్ద 13.99 మీటర్ల నీటిమట్టం నమోదైంది. ఆరు రోజులుగా తగ్గుతూ.... పెరుగుతూ వస్తున్న వరద పోటుతో తూర్పుగోదావరి, కోనసీమ వాసులను మరో సారి వరద రాక తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పటికే లంకల్లోకి వరద నీరు ప్రవేశించింది.

నీట మునిగిన బొబ్బాయి తోటలు

పెరవలి : మండలంలోని గోదావరి పరివాహ లంక గ్రామాలు ముక్కామల, మల్లేశ్వరంలో లోతట్టు లంక ప్రాంతాలు నీట మునిగాయి. ముక్కామలలో గోదావరికి ఆనుకుని ఉన్న బీడు భూముల్లో పండిస్తున్న బొబ్బాయి పంట ముంపునకు గురైంది. దీంతో పంటను పడవల ద్వారా పంటను ఒడ్డుకు చేరుస్తున్నారు. గోదావరి నీటిమట్టం పెరగడంతో పచ్చిగడ్డిగి పాడి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే లంకల్లో అరటి, కంద, మునగ, పాదు పంటలను వేశారు. ప్రస్తుతం వరద నేపథ్యంలో ఎలాంటి ప్రమాదం లేకపోయినా, పెరుగుతుందనే హెచ్చరికలతో లంక రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

రోడ్డు కం రైలు వంతెనపై
భారీ వాహనాల నిషేదం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రోడ్ కం రైలు వంతెనపై ఆదివారం నుంచి లారీలు, బస్సులు, లోడ్ వాహనాల రవాణా నిలుపుదల చేసినట్టు కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత ఒక ప్రకటనలో తెలిపారు. 1974 నుంచి ఈ బ్రిడ్జిపై వాహనాల రాకపోకలు జరుగుతున్నాయన్నారు. బ్రిడ్జి జీవిత కాలం 65 ఏళ్లుగా నిర్ణయించారన్నారు. ఈ బ్రిడ్జి అందుబాటులోకి వచ్చి 49 సంవత్సరాలు పూర్తి అయ్యిందన్నారు. ఇటీవల వంతెనపై ట్రాఫిక్ రోజురోజుకు పెరుగుతుందన్నారు. భారీ లోడుతో కూడిన వాహనాలు వెళ్లడం వల్ల డెక్ జాయింట్లు ఉన్న ప్రాంతాల్లో వంతెన దెబ్బతింటుందన్నారు. ట్రాఫిక్ రద్దీ, వంతెన భద్రత దృష్ట్యా ఆర్‌అండ్‌బి అధికారులు చేసిన సూచనలు మేరకు లారీలు, బస్సుల రాకపోకలను వంతెనపై నిషేదించామని తెలిపారు. టూ వీలర్స్, మూడు చక్రాల వాహనాలు, కార్లు తిరిగేందుకు అనుమతులు ఉన్నాయన్నారు. ఈ వంతెన మీదుగా 10.2 టన్నుల బరువు మించి ఉన్న వాహనాలు తిరిగితే వంతెన దెబ్బతినే అవకాశం ఉందని 2007, 2011లో నిపుణుల కమిటీ నివేదిక ఇచ్చిందన్నారు. ఈ దష్ట్యా భారీ వాహనాల రాకపోకలను నిషేదిస్తూ ఉత్తర్వులు ఇచ్చామన్నారు. దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. భారీ వాహనాలు తిరగకుండా బ్రిడ్జిపై మధ్యలో స్తంభాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఉత్తర్వులు ఇచ్చామన్నారు. భారీ వాహనాలు, బస్సులు ఇకపై గామన్ బ్రిడ్జి మీదుగా రాకపోకలు సాగించాలన్నారు.

టిడ్కో ఇళ్లపై జాప్యం ఎందుకు?

ప్రజాశక్తి - నిడదవోలు

పేదలు, బడుగు, బలహీన వర్గాల కోసం నిర్మించిన టిడ్కో ఇళ్ల విషయంలో లబ్ధిదారులకు అందించకుండా ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తుందో సమాధానం ఇవ్వాలని సిపిఎం నాయకులు జువ్వల రాంబాబు ప్రశ్నించారు. నిడదవోలు తీరుగూడెంవద్ద పేదల కోసం నిర్మించిన టిడ్కో భవనాలను కలెక్టర్ మాధవీలత, ఎంఎల్ఎ శ్రీనివాసనాయుడు, హౌసింగ్ అధికారులు ఎందుకు పరిశీలించలేదన్నారు. కలెక్టర్ ఇటీవల తీరుగూడెంలో నిర్మిస్తున్న జగనన్న ఇళ్లను మాత్రమ పరిశీలించారని, పక్కనే ఉన్న టిడ్కో ఇళ్లవైపు కన్నెత్తికూడా చూడకపోవడం తగదన్నారు. గత ప్రభుత్వం ఈ ఇళ్లను నిర్మించి ఐదేళ్లయ్యిందన్నారు. 1,200 మంది పేదలు లక్షలాది రూపాయలు అప్పులు చేసి ప్రభుత్వానికి. చెల్లించారన్నారు. నిర్మాణం పూర్తయినా రాజకీయ కక్షతోనే వీటిని ప్రజలకు అందించట్లేదని విమర్శించారు. జగనన్న ఇళ్లను త్వరగా నిర్మించాలని, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

టిడిపి గెలుపునకు కృషి చేయాలి : గోరంట్ల

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

టిడిపి గెలుపునకు ప్రతి కార్యకర్తా కృషి చేయాలని రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చియ్యచౌదరి పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరం రూరల్ కొంతమూరు భూసమ్మ కాలనీకి చెందిన సానా దుర్గాప్రసాద్‌తన అనుచరులతో కలిసి ఆదివారం గోరంట్ల సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి గోరంట్ల ఆహ్వానించారు. టిడిపి నూర్‌భాషా సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ షేక్ సుభాన్, టిడిపి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ జానీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ అందరూ సమిష్టిగా కృషిచేసి టిడిపిని గెలిపించాలన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రి చేస్తేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గంగిన హనుమంతరావు, నాయకులు పి.ఈశ్వరుడు, డి.ప్రసాద్, జానీ తదితరులు పాల్గొన్నారు.

హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - గోపాలపురం

దొండపూడి హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని సర్పంచ్ మల్లిపూడి అచ్చిబాబు అన్నారు. ఆదివారం రాజమహేంద్రవరం సంజీవిని వాలంటరీ బ్లడ్ సెంటర్ సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. తాళ్లపూడి మండల మానవతా వైస్ ప్రెసిడెంట్ ప్రారంభించారు. సర్పంచ్ మల్లిపూడి అచ్చిబాబు మాట్లాడారు. అత్యవసర సమయంలో రక్తం అందుబాటులో లేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఇటీవల కాలంలో స్వచ్ఛంద సేవా సంస్థలు, అనేకమంది దాతలు ముందుకు రావడంతో సకాలంలో రక్తదానం చేయడం వల్ల ఎన్నో ప్రాణాలు నిలబడ్డాయన్నారు. అలాగే మానవత స్వచ్ఛంద సేవ సంస్థ సేవలను కొనియాడారు. ఈ క్యాంపులో 20 మంది రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు మారాజు రాజేష్, పోతిరెడ్డి నాగరాజు, పి.సురేష్‌బాబు, ముత్యాల రాయుడు పాల్గొన్నారు.

కండ్ల కలకలం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ప్రస్తుతం ఎక్కడా చూసిన కళ్ల కలకలు కలవర పెడుతున్నాయి. అత్యంత వేగంగా ఒకరినుంచి మరొకరికి వ్యాపిస్తున్నాయి. సీజనల్‌గా వచ్చే వ్యాధుల్లో ఇదొకటని, అప్రమత్తంగా ఉండి వైద్యుల సలహాలు పాటిస్తే దీని నుంచి రక్షణప పొందొచ్చని అంటున్నారు ఉండ్రాజవరం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రాజనాల ప్రసాద్. సాధారణంగా వర్షాకాలంలో ఎలర్జీ కారకాల వల్ల చిన్న పిల్లల్లో, కొంత మంది పెద్ద వారిలో కూడా కండ్ల కలక వచ్చే అవకాశం ఉంటుందన్నారు. దీనికి సొంత వైద్యం, ఇంటి చిట్కాలు పాటించకుండా, వైద్యులను సంప్రదించి, వారి సూచనలు మేరకు జాగ్రత్తలు పాటిస్తూ, మందులు వాడాలన్నారు. ఇది సాధారణ రకమైన అంటువ్యాదేనని తెలిపారు.

కండ్లకలక లక్షణాలు

అలెర్జీ, దురద, కళ్లను నుంచి నీరు కారడం, కన్ను ఎరుపుగా మారడం, వాపు, కాంతిని సరిగా చూడలేకపోవడం

ఇవీ కారణం?

కండ్లకలకు కారణమయ్యే అలెర్జీ కారకాలు పుప్పొడి రేణువులు, దుమ్ము, కాటుక, ఐలైనర్స్, మస్కరా వంటి సౌందర్య సాధనాలు, గాలి కాలుష్యం, పొగలు, యాంటీ గ్లాకోమా డ్రాప్స్ వంటి ఎక్కువ కాలం పాటు వాడే కంటి చుక్కల వల్ల కండ్ల కలక వస్తుంది.

ఈ జాగ్రత్తలు తీసుకోవాలి

కండ్లకలక వచ్చిన కంటిని చేతితో నలపకూడదు. కంటిని తాకిన చేతితో మరో కంటిని తాకరాదు. కండ్లకలక వచ్చిన కంటితో, ఎక్కువ కాంతిని ప్రసరించే సూర్యరశ్మి, టివి, సెల్ ఫోన్ మొదలైనవి నేరుగా చూడకూడదు. తక్కువ కాంతిని గ్రహించే చలువ కళ్ళ అద్దాలు వాడాలి. ఇతర వస్తువులను తాకిన, ఆహార పదార్థములు, పాత్రలు, దుస్తులు మొదలగునవి తాకిన ప్రతిసారి సబ్బుతో లేదా హాండ్ శానిటైజర్‌తో కడుక్కోవాలి. ఇది తక్కువ సమయంలో ఎక్కువ మందికి వ్యాప్తి చెందే గుణం ఉన్నది కావున, కండ్లకలక వచ్చిన వారు, ఇతరుల నుంచి దూరంగానే ఉండాలి. స్కూళ్లలో లేదా కాలేజీల్లో చదివే పిల్లలు అయితే కండ్లకలక తగ్గేవరకు ఇంటి దగ్గరే ఉండాలి. కండ్లకలక వచ్చిన వారు అది తగ్గేవరకు చెరువుల్లో, కాలువల్లో లేదా నదుల్లో స్నానాలు చేయరాదు. వారు వాడే తల దిండ్లు, దుస్తులు, మంచం వంటివి ఇతరులు వాడకూడదు. కండ్లకలక వచ్చిన కంటిపై చల్లని వస్త్రం వేసిన కంటి మంట తగ్గుతుంది.

నర్సరీలతో పర్యావరణ పరిరక్షణ

- ఎంపీ మార్గాని భరత్‌రామ్
- ఉత్సాహంగా కడియం సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ పాలక వర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - కడియం

పర్యావరణ పరిరక్షణలో నర్సరీ రైతుల కృషి అభినందనీయమని ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. ఆదివారం బుర్రిలంక పిఎసిఎం ఎసి కన్వెన్షన్ హాల్లో కడియం సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గ సభ్యులతో ఎంపీ భరత్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఎంపీ భరత్ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. నర్సరీ రంగంలో కడియం మండలానికి జాతీయ, అంతర్జాతీయ పరంగా మంచి పేరు ఉందన్నారు. ఇక్కడి రైతుల సహకారం, స్ఫూర్తితో రాష్ట్రంలో అనేక చోట్ల నర్సరీలు వెలిశాయన్నారు. నర్సరీ రైతులే లేకుంటే ప్రకృతి సమతుల్యత ఎప్పుడో దెబ్బతినేదన్నారు. చక్కని, పచ్చని మొక్కలను పెంచడమే కాకుండా, మొక్కలతో పలు రకాల ప్రయోగాలు చేస్తూ సత్ఫలితాలు సాధించడం అద్భుతమన్నారు. ఇక్కడ నర్సరీలను తిలకించడానికి సుదూర ప్రాంతాల నుంచి వస్తుండటమే కాకుండా.. సినీ షూటింగ్స్‌కు అనుకూలంగా ఉండటం విశేషమన్నారు. జిల్లాకు ప్రముఖులు ఎవరొచ్చినా నర్సరీలను సందర్శించకుండా వెళ్లబోరంటే ఎంతటి ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయో చెప్పకనే తెలుస్తోందన్నారు. సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ ఎంతో ప్రతిష్ఠాత్మకమైనదని..ఈ అసోసియేషన్ నర్సరీ రంగ అభివృద్ధికి మరింత కృషి చేయాలన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు మల్లు పోలరాజు, ఉపాధ్యక్షుడు పెనుమాక కొండబాబు, సభ్యులు రావిపాటి రామకృష్ణ, గాజుల రత్తయ్య, తడాల నాగేశ్వరరావు, జంగా సుబ్బారావు, పిల్లా శ్రీనివాస్, గట్టా కృష్ణభగవాన్, అడ్డగర్ల రమేష్, గరగ నాగేశ్వరరావు, గాద నాగేశ్వరరావు, కొండేపూడి నాగు, తాడాల బాలమురళీకృష్ణ, కో-ఆప్షన్ సభ్యునిగా వడ్లమూరి రాజేష్ ప్రమాణ స్వీకారం చేశారు. అంతకు ముందు ఎంపీ భరత్, రాజమండ్రి అర్బన్ కో-ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రాజమండ్రి నగర అధ్యక్షుడు అడపా శ్రీహరిలకు వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. వేదికపై జ్యోతి ప్రజ్వలన అనంతరం సర్ ఆర్థర్ కాటన్ దొర విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎంపీ భరత్‌రామ్‌ను సభ్యులు గజమాలతో సత్కరించారు. ప్రభుత్వపరంగా నర్సరీ రైతులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తప్పక అదజేస్తానని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి కడియం మండల అధ్యక్షుడు స్టాలిన్, వైసీపీ నాయకులు గిరజాల బాబు, రావిపాటి రామచంద్రరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వేగంగా అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-కడియం

మండలంలోని మాధవరాయుడుపాలెం శివారు చైతన్యనగర్‌లో రూ.40 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. కొన్నేళ్లుగా అభివృద్ధికి నోచుకోక పలు ఇబ్బందులతో సతమతమవుతూ జీవనాలు కొనసాగిస్తున్న చైతన్యనగర్ ప్రజల సమస్యలపై సర్పంచ్ అన్నందేవుల వీరవెంకటసత్యనారాయణ ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో సుమారు రూ.20 లక్షలతో మేజర్ డ్రెయిన్ , సిసి రోడ్లు , కల్వర్టు పనులు చేపట్టి పూర్తి చేశారు. మరో రూ.20 లక్షలతో సిసి రోడ్లు, డ్రెయినేజీల పనులకు సర్పంచ్ చంటి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ చేపట్టిన పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు గొల్లపల్లి శ్రీనివాస్, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ వల్లీశ్రీను, ఎంపిటిసి మాజీ సభ్యులు ఎండపల్లి అప్పలపాత్రుడు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు బొల్లా ధనుంజయ్, కంది లింగరాజు, తాండ్ర రవణ , తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ చంటి

వైద్యం కోసం మానవతా ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కాళ్లు విరగడంతో రాజమహేంద్రవరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తాళ్లపూడికి చెందిన షేక్ సలీమ్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం మండల మానవతా శాఖ రూ.5వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం అందజేసింది. ఈ కార్యక్రమంలో మానవతా శాఖ అధ్యక్షులు సాయన సుబ్బారావు, ఉపాధ్యక్షులు సురేష్ కార్యదర్శి తిరిగిపల్లి దోసయ్య, సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్, కోశాధికారి అప్పన హనుమంతరావు, ఇసి మెంబర్ సనపల రాజశేఖర్, పూర్వపు అధ్యక్షులు టిఎన్‌బి.గుప్త తదితరులు పాల్గొన్నారు.

పవన్ వెంటే ఉంటా : టివి.రామారావు

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాను రాజకీయంలో ఉన్నంతవరకూ పవన్‌కళ్యాణ్ వెంటే ఉంటానని జనసేన కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఎ టివి.రామారావు అన్నారు. నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జిగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా తాళ్లపూడి మండల జనసేన ఆధ్వర్యంలో ఆదివారం అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కషి చేయాలన్నారు. జనసేన ఉభయగోదావరి జిల్లా లీగల్ సెల్ నాయకులు రామ్మోహన్, నాయకులు మణికంఠ గాయత్రి తదితరులు పాల్గొన్నారు. అనంతరం బైకు ర్యాలీ చేపట్టారు.

బస్సు నుంచి వేరుపడిన టైరు

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి మండలం త్యాజంపూడి మీదుగా ప్రయాణిస్తున్న ఆర్‌టిసి బస్సుకు చెందిన టైరు వేరుపడటంతో ప్రయాణికులు, స్థానికులు బెంబేలెత్తారు. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రయాణి కులందరూ సురక్షితంగా బయటపడ్డారు. నిడదవోలు నుంచి 30 మంది ప్రయాణికులతో జంగారెడ్డిగూడేనికి బయలుదేరింది. బస్సుత త్యాజంపూడి గ్రామానికి చేరుకునే సరిగా వెనుక వైపు ఉన్న రెండు టైర్లలో ఒక టైరు ఊడి పాదచారుల మీదకి దూసుకుపోయింది. రన్నింగ్ బస్సు టైర్లు ఊడి పడటంతో బస్సులో ప్రయాణికులతో పాటు స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. బస్సు ముందు జనసేన పార్టీ ర్యాలీ వెళ్తుంది. దీంతో బస్సు నెమ్మదిగా వెళ్లడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు అంటున్నారు. ఘటన జరిగిన రోడ్డు మార్గం గోతులమయంగా ఉండటం, పాత బస్సులను తిప్పడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు అంటున్నారు.

ప్రభాకర్, శిరీషలను విడుదల చేయాలి

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

కెఎన్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దుడ్డు ప్రభాకర్, ఆర్‌కె భార్య శిరీషలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ కొవ్వూరు మెరక వీధి అంబేద్కర్ విగ్రహం వద్ద ఉపా చట్టం రద్దు పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ కో-కన్వీనర్ ఎన్.శ్రీమన్నారాయణ మాట్లాడారు. ఈ నెల 21న విజయవాడలో కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు దుడ్డు ప్రభాకర్ ఇంటిపై ఎన్ఐఎ దాడులు చేసి అక్రమంగా అరెస్టు చేశారన్నారు. అదే రోజు ప్రకాశం జిల్లా ఆలకూరుపాడులో ఆర్‌కె భార్య శిరీషను కూడా అక్రమంగా అరెస్టు చేశారన్నారు. వారిని చత్తీస్‌గఢ్ తీసుకెళ్లి తప్పుడు కేసు బానాయించారన్నారు.,ఉపా చట్టాన్ని అడ్డుపెట్టుకుని ఎన్ఐఎ బిజెపి ప్రభుత్వం జేబు సంస్థగా పనిచేస్తుందన్నారు. ప్రశ్నించే వారిని అక్రమంగా అరెస్టులు చేయిస్తుందన్నారు. అక్రమ అరెస్టులు ఆపాలని, ఉపా చట్టాన్ని రద్దు చేయాలని, అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పికెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కె.మస్తాన్, కెఎన్‌పిఎస్ నాయకులు గెడ్డం రవీంద్రబాబు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు నియామక పత్రాల అందజేత

ప్రజాశక్తి -దేవరపల్లి

నూతనంగా చేరిన అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎంఎల్ఎ తలారి వెంకట్రావు నియామకపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీలు చిత్తశుద్ధితో పనులు నిర్వహించాలన్నారు. చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడిలు, అధికారులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



పంతం కొండలరావును ఆదర్శంగా తీసుకోవాలి

ఎంపీ మార్గాని భరత్

డాక్టర్ విజయ్‌కుమార్ దంపతులను సత్కరిస్తున్న కొండలరావు తదితరులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పంతం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పంతం కొండలరావుని సమాజంలో ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీ మార్గాని భరత్ పేర్కొన్నారు. రాజమహేంద్రవరం ఆనంద రీజెన్సీ పందిరి ఫంక్షన్ హాల్లో పంతం చారిటబుల్ ట్రస్ట్ 11వ వార్షికోత్సవ సందర్భంగా ఎంపీ మార్గాని భరత్ హాజరై మాట్లాడారు. రాజమహేంద్రవరంలో పంతం చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలని ఎంపీ అభినందించారు. ట్రస్ట్ తరుపున 11 ఏళ్ల నుంచి 675 మంది పిల్లలను చదివించి ఉన్నత శిఖరాలకు చేర్చిన ఘనత పంతం కొండలరావుకే దక్కుతుందన్నారు. డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు మాట్లాడుతూ సమాజంలో పేదరికంలో ఉన్న విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేక విద్యకు దూరమవుతున్న తరుణంలో పంతం కొండలరావు వారిక చేయూతగా నిలిచారన్నారు. వైసిపి సిజిసి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ తన భర్త మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావుని ఆదర్శంగా తీసుకుని నగరంలో కార్పొరేటర్‌గా సేవలందించి నగరంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కోటి దీపోత్సవాన్ని నిర్వహించి రాజమహేంద్రవరానికి గుర్తింపు తెచ్చిన ఘనత కొండలరావుకి దక్కుతుందన్నారు. మాజీ ఎంఎల్ఎ రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమన్నారు. మాజీ ఎంఎల్‌సి, జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ మాట్లాడుతూ నగరంలో పార్టీలకతీతంగా కులమతాలకు అతీతంగా అందరిని ఒకే వేదికపై తీసుకువచ్చి సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యలను చేయడం హర్షణీయమన్నారు. ట్రస్ట్ అధ్యక్షుడు పంతం కొండలరావు మాట్లాడుతూ ట్రస్ట్ స్థాపించి 11 ఏళ్లుగా నిర్వహించిన సేవా కార్యక్రమాలను వివరించారు. నగరంలో ఎప్పటికీ సేవా కార్యక్రమాల్లో తమ ట్రస్టు ముందు ఉంటుందన్నారు. తనకు అన్ని రకాల సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కరోనాలో వైద్య సేవలు అందించి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ కె.విజయ్‌కుమార్ దంపతులను, ఆదిత్య ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి జివియస్ నాగేశ్వరావు దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు తోట సుబ్బారావు చల్లా శంకర్రావు, ఎన్.శ్రీనివాస్, వాసిరెడ్డి రాంబాబు, ప్రసాదుల హరినాథ్ ,తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

నగదు చోరీపై కేసు నమోదు

ప్రజాశక్తి-కొత్తపేట

స్థానిక గణేష్ నగర్‌లో చోరీ జరిగినట్లు కొత్తపేట ఎస్ఐ వి.మణికుమార్ తెలిపారు. బూల వినయ్‌కొత్తపేట మెయిన్ రోడ్డులో బిర్యానీ పాయింట్ నడుపుకుంటూ జీవనోపాధి సాగిస్తున్నాడు. ఈ నెల 21న ఉదయం రాజమహేంద్రవరం పనికి వెళ్లాడు. తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చేసరికి వెనుకవైపు ఉన్న తలుపులు తెరిచి ఉన్నాయి. దీంతో ఇంట్లోకి వెళ్లి బీరువా తెరిచి చూడగా దాచుకున్న సుమారు రూ.30 వేలు కనిపించలేదు. దీంతో పోలీసులను ఆశ్రయించాడు. వెంటనే సంఘటనా స్థలానికి రావులపాలెం సిఐ రజనీకుమార్, ఎస్ఐ మణికుమార్ వెళ్లి పరిశీలించారు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సముద్రంలో స్నానానికి దిగి బాలుడు గల్లంతు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

మండలంలోని పి.వేమవరం గ్రామానికి చెందిన బాలుడు యు.కొత్తపల్లిలో సముద్ర స్నానానికి వెళ్లి గల్లంతవడంతో గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. మండలంలోని పి.వేమవరం గ్రామానికి చెందిన పసుపులేటి ప్రభాకర్ రావు, సుజాత తమ కుమారుడు పార్థుతో కలిసి తలుపులమ్మ లోవ దర్శనానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో కోనపాపపేట వద్ద కుటుంబికులతో సముద్ర స్నానం చేస్తుండగా పార్థు గల్లంతయ్యాడు. పిఠాపురం సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంఘటన స్థలంలో గాలింపు చర్యలు ప్రారంభించారు.

కుమారుని మృతదేహం కోసం తల్లి ఎదురుచూపు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

దేశం కాని దేశంలో చనిపోయిన తన కుమారుడి మతదేహాన్ని స్వగ్రామం తీసుకువచ్చేందుకు కషి చేయాలంటూ కన్న తల్లి వేడుకుంటోంది. ఆదివారం స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చల్లపల్లి పంచాయితీ బొండాడిపేటకు చెందిన పొలమూరి వరలక్ష్మి కుమారుడు సంజీవరావు (32) ఉపాధి నిమిత్తం బ్రెహ్రైన్‌లో ఉన్నాడు. వీసా వచ్చిన చోట పని ముగియడంతో కొంతకాలంగా అక్కడే స్నేహితులతో కలిసి పనికి వెళుతున్నాడు. ఏమైందో ఏమో తెలియదు కాని తాను ఉంటున్న చోట సంజీవరావు ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని, మృతదేహం ఆసుపత్రిలో ఉందని అక్కడి బంధువులు వరలక్ష్మికి శుక్రవారం ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. సంజీవరావు తండ్రి ప్రకాశరావు ఏడాది క్రితం మృతి చెందారు. అద్దె ఇంటిలో ఉంటున్న తనకు, ఆర్థిక స్తోమత లేదని,ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, నాయకులు కలుగజేసుకుని తన కుమారుడు మతదేహాన్ని ఇక్కడకు తీసుకు రావాలని వరలక్ష్మి దీనంగా కోరుకుంటోంది.

గాయపడిన మహిళ మృతి

ప్రజాశక్తి -కరప

కరప సహకార పరపతి సంఘంలో ఇన్‌ఛార్జి సిఇఒగా పనిచేస్తున్న కరప గ్రామానికి చెందిన చోడపునీడి మంగతాయారు (34) ఇటీవల ఇంటిలో వంట చేస్తుండగా గ్యాస్ లీకవడంతో తీవ్రంగా గాయపడింది. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందింది. మంగతాయారు వికలాంగురాలు కావడంతో ప్రమాదం నుంచి బయటపడే అవకాశం లేక మంటల్లో చిక్కుకోవడంతో కేకలు వేయడంతో స్థానికులు ఆమెని బయటకు తీసుకుని వచ్చారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆమెకు మూడేళ్లు, ఒక సంవత్సరం పిల్లలు ఉన్నారు. వారి బాధ్యత ఆమెదే కావడంతో ఇద్దరు పిల్లలు అనాథలవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

మద్యానికి బానిసై ముగ్గురిపై దాడి

ప్రజాశక్తి-గోపాలపురం

మద్యానికి బానిసైన వ్యక్తి తన భార్యను, అత్తను, బావమరిదిని కొట్టి గాయపరచిన సంఘటన మండలంలోని కరగపాడు పంచాయతీ పరిధిలోని బుచ్చిపాలెంలో ఆదివారం చోటు చేసుకుంది. గాయపడిన వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుని తండ్రి బొమ్మిన లక్ష్మణరావు విలేకరులతో మాట్లాడారు. కరగపాడు పంచాయతీ పరిధిలోని బుచ్చిపాలెంకు చెందిన వాసుబోయిన చిన రాంబాబుకు తన కుమార్తె దుర్గను ఇచ్చి వివాహం చేసినట్లు తెలిపారు. తన అల్లుడు తన కుమార్తె దుర్గను తీవ్రంగా గాయపరచాడని తెలిపారు. ఆమెను కొయ్యలగూడెంలో ఆసుపత్రిలో చూపించారన్నారు. ఆదివారం తన కుమార్తెను చూసేందుకు తన భార్య కుమారి వెళ్ళగా ఆమెపైనా దాడి చేశాడన్నారు. అనంతరం తన కుమారుడు వెంకన్న వెళ్ళగా కర్రతో తల మీద కొట్టడంతో తీవ్రంగా గాయపడినట్లు చెప్పారు. వారిద్దరినీ ప్రభుత్వాసుపత్రిలో చేర్చినట్లు చెప్పారు. గోపాలపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపాడు.

కోడిపందేలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి-పెరవలి

అన్నవరపాడు గ్రామంలోని పుంత రోడ్డులో కోడి పందేలపై పోలీసులు దాడి చేశారు. 12 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.మూడు వేల నగదు, 10 మోటార్ సైకిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఎం.సూర్య భగవాన్ తెలిపారు.

టిడిపి ఎంబిసి సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా పెంద్ర

ప్రజాశక్తి-అయినవిల్లి

టిడిపి ఎంబిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా విలస గ్రామానికి చెందిన ప్రెండ ప్రభు ఎన్నికయ్యారు. ఎంబిసి కన్వీనర్ వాడపల్లి ప్రసాద్ కమిటీ సభ్యులు పూలమాలతో అతని సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యమంలో పాల్గొన్న ఎంబిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ పెంద్ర రమేష్, రాష్ట్ర సభ్యులు పాల్గొన్నారు.

కంప్యూటర్ల బహూకరణ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

వేట్లపాలెంలో రామకృష్ణ సేవా సమితి ధ్యాన మందిరంలో నిర్వహిస్తున్న ట్యుటోరియల్‌కు సీ పోర్ట్ లిమిటెడ్ సిఇఒ మెర్ల మురళీధర్ ఏడు కొత్త కంప్యూటర్లతో పాటు బ్యాక్అప్ బ్యాటరీలను అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ సేవా సమితి ప్రతినిధులు సీపోర్ట్ సిఇఒకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యాన పరిశ్రమకు ప్రోత్సాహకాలు

ఉద్యాన శాఖ జిల్లా అధికారి మల్లికార్జునరావు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

తమ శాఖ ద్వారా ప్రభుత్వం ఉద్యాన పరిశ్రమలకు పలు ప్రోత్సకాహాలను అందిందని జిల్లా ఉద్యాన అధికారి నేతల మల్లికార్జునరావు తెలిపారు. అందిస్తున్న రాయితీలను రైతులు బాగా ఉపయోగించుకోవడంతో పాటు అధిక ఆదాయం ఆర్జించే పంటలను సాగు చేసుకోవాలని తెలిపారు. ఉప ఉత్పత్తులు తయారు చేసుకుని గిట్టుబాటు ధర పొందాలన్నారు.

జిల్లాలో ఏయే ఉద్యాన పంటలు, ఎంత విస్తీర్ణంలో సాగవుతున్నాయి?

ఎక్కువగా కొబ్బరి, జీడిమామిడి, ఆయిల్ పామ్, మామిడి, అరటి, కర్రపెండలం, కాయగూరలు, పూలు, పసుపు, బొప్పాయి తదితర పంటలు సాగవుతున్నాయి. కాకినాడ జిల్లాలో 90 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. ఇందులో సుమారు 30 వేల ఎకరాల్లో జీడి మామిడి, 28 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్, 20 వేల ఎకరాల్లో మామిడి, సుమారు 4 వేల ఎకరాల్లో అరటి, మిగిలిన విస్తీర్ణంలో దానిమ్మ, నిమ్మ, నారింజ, జామ, బొప్పాయి తదితర పంటలు సాగవుతున్నాయి.

శీతల గిడ్డంగుల నిర్మాణానికి రాయితీలు ఇస్తున్నారా.?

రైతులకు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు 30 మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల శీతల గిడ్డంగుల నిర్మాణానికి ప్రభుత్వం రూ.15 లక్షల యూనిట్ విలువలో రూ.11.25 లక్షలు వరకూ రాయితీ ఇస్తుంది. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం జరుగుతుంది. ఈ యూనిట్లను నెలకొల్పుకునే రైతులు ఉద్యాన శాఖను సంప్రదించాలి.

ఆహార పదార్థాల శుద్ధికరణ యూనిట్లకు ఎటువంటి రాయితీలు ఇస్తున్నారు.?

జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ కార్యక్రమంలో భాగంగా అన్ని రకాల రైతులకు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ఆహార పదార్థాల శుద్ధికరణ యూనిట్ల కోసం రుణాలను ప్రభుత్వం అందిస్తుంది. రూ.30 లక్షల యూనిట్ విలువకు ప్రభుత్వం గరిష్ఠంగా 35 శాతం రాయితీలను ఇస్తుంది. యూనిట్ విలువలో 90 శాతం బ్యాంకు రుణాలు కూడా ఇప్పించే ఏర్పాట్లు చేస్తున్నాం.

సమీకత ఉద్యాన పంటల అభివద్ధికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.?

సమీకత ఉద్యాన పంటల అభివద్ధి పథకంలో భాగంగా మినిమల్ ప్రాసెసింగ్ యూనిట్‌లను ప్రభుత్వం అందజేస్తుంది. రూ.25 లక్షలు యూనిట్ విలువ ఉంటుంది. జీడిపిక్కలు ప్రాసెసింగ్, మామిడి తాండ్ర తయారీ తదితర పరిశ్రమలను ఈ పథకంలో భాగంగా నెలకొల్పుకునే అవకాశం ఉంది. ఇందులో భాగంగా ప్రభుత్వం 40 శాతం రాయితీ ఇస్తుంది. ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ద్వారా మరో 35 శాతం అదనంగా రాయితీ కల్పిస్తాం. జిల్లాలో 10 యూనిట్ల మంజూరుకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించాం. ఎస్సీ లబ్ధిదారులు కూడా అవకాశం ఉంది.

ఆధునిక సాగు పద్ధతులను ఏ విధంగా ప్రోత్సహిస్తున్నారు.?

ఆధునిక సాగు పద్ధతుల్లో భాగంగా ఉద్యాన శాఖ షెడ్ నెట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుంది. 35 శాతం సబ్సిడీతో పూలు, కూరగాయలు వంటివి సాగు చేసుకోవచ్చు.

ఇ-పంట నమోదు తప్పనిసరి అంటున్నారు నిజమేనా.?

రైతుల పంటలకు ఇన్ పుట్ సబ్సిడీ రావాలన్నా, ఇన్సూరెన్స్ పొందాలన్నా, బ్యాంకుల నుంచి రుణాలు కావాలన్నా ఇలా ప్రభుత్వం నుంచి ఎటువంటి లబ్ధి పొందాలన్నా ఇ-పంట నమోదు తప్పనిసరి. జిల్లాలో 85 శాతం మామిడి, జీడిమామిడి, కొబ్బరి, ఆయిల్‌పామ్ తదితర దీర్ఘకాలిక పంటలు, 15 శాతం కూరగాయలు, పసుపు, బొప్పాయి, పూలు, పండ్లు తదితర పంటలను రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి.

కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.?

కొబ్బరి ఆధారిత కుటీర పరిశ్రమల నెలకొల్పుకునేందుకు ప్రభుత్వం విరివిగా రాయితీలు ఇస్తోంది. కోకోనట్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీల ద్వారా వ్యక్తులు, రైతులు, సంఘాలకు 35 శాతం రాయితీపై యూనిట్‌లను పెట్టుకునే అవకాశం ఉంది.

అంతర పంటల వల్ల ఉపయోగం ఏమిటి?

రైతులు అదనపు ఆదాయం పొందుటకు కొబ్బరి, ఆయిల్‌పామ్ తదితర పంటలలో కురగాయలు, అల్లం, పసుపు, కంద, కోకో, మిరియాలు వంటి పంటలను వేసుకోవచ్చు. వీటిని ఉద్యానశాఖ తరుపున రాయితీలో అందిస్తున్నాం.

సమన్వయంతో మండలాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి గ్రామంలో అభివద్ధి వేగవంతంగా జరిగేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు అన్నారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పెంకే సత్యవతి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాల ద్వారా గ్రామీణాభివృద్ధికి అందరూ కషి చేయాలన్నారు. ఎంపిపి సత్యవతి మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రామంలో మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు కృషి చేయాలన్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి ఎంపిటిసి కుంచే బుచ్చిరాజు మాట్లాడుతూ తమ గ్రామంలో అంగన్‌వాడీ నూతన భవన నిర్మాణాలు మధ్యలో నిలిచిపోయాయని, వీటిని వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి మిర్యాల రాజా, ఎంపిడిఒ అశోక్ కుమార్, తహశీల్దారు జితేంద్ర, ఐసిడిఎస్ సిడిపిఒ ఉష, కాండ్రకోట పిహెచ్‌సి డాక్టర్ చంద్ర కిరణ్ బాబు, ఎపిఒ రాజబాబు, ఎంఇఒ ప్రభాకర్ శర్మ పాల్గొన్నారు.

మరిడమ్మ జాతరలో యాత్రికుల రద్దీ

ప్రజాశక్తి - పెద్దాపురం

37 రోజులపాటు జరిగే మరిడమ్మ అమ్మవారి జాతర సందర్భంగా చివరి ఆదివారం అధిక సంఖ్యలో యాత్రికులు అమ్మవారిని దర్శించుకునేందుకు రావటంతో ఆలయ పరిసరాలన్నీ జనంతో కిటకిటలాడాయి. యాత్రికులు ఎటువంటి ఇబ్బందుళష్ట్ర పడకుండా ఆలయ అనువంశిక ధర్మకర్త డాక్టర్ చింతపల్లి బ్రహ్మాజీ, అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్.రామ్మోహనరావు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ఉ త్సవ కమిటీ సభ్యులు ముమ్మన వెంకట ప్రకాశం, బైలపూడి సత్యనారాయణ, దాకారపు కామరాజు, చల్లా సత్యనారాయణ, దాకమిల్లి రమేష్, చీపురుపల్లి అరుణ, బొండాడ అప్పలరాజు, ఆలయ సిబ్బంది యాత్రికులకు సేవలందించారు. ఎస్ఐ వి.సురేష్, పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

అందుబాటులోకి 6 పల్లె వెలుగు బస్సులు

ప్రజాశక్తి-అమలాపురం

బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం బస్ డిపోలో నూతనంగా లీజ్ పద్ధతిలో తీసుకున్న 6 అల్ట్రా పల్లె వెలుగు బస్సులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విశ్వరూప్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన ఆరు బస్సుల్లో 4 బస్సులు అమలాపురం నుంచి కాకినాడ మధ్యలో నడుస్తాయన్నారు. మిగతా రెండు బస్సులు అమలాపురం-రాజమహేంద్రవరం మార్గంలో నడుస్తాయని తెలిపారు. త్వరలో మరో ఆరు బస్సులు ప్రారంభిస్తామన్నారు. వర్షాకాలంలో అమలాపురం బస్టాండ్ ఆవరణలో వర్షపు నీరు నిలుస్తున్న నేపథ్యంలో ఆర్‌టిసి బస్టాండ్ ఆధునికీకరణ చేయాలని ఎండీ.. మంత్రి విశ్వరూప్ దృష్టికి తీసుకువెళ్లగా మొదటి ఫేజ్ లో రూ.కోటి 34 లక్షలకు పరిపాలన అనుమతులు లభించాయని ఈ నెలాఖరికి టెండర్లు పూర్తిచేసి ఆగస్టు నెల నుంచి ఆధునీకరణ పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. రెండవ ఫేజ్ లో మిగిలిన పనులు పూర్తి చేస్తామన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వము చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ ఉద్యోగులకు మేలు కలిగేలా 2020 సంవత్సరంలో ఆర్‌టిసి ప్రభుత్వ పరం చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్‌టిసి కార్మికులకు అధిక పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకున్న సిఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 26న సిఎం జగన్ అమలాపురం పర్యటన ఖరారైన నేపథ్యంలో సెక్యూరిటీ కారణాల వల్ల కాన్వాయ్ కి అడ్డు వచ్చే చెట్లు కొమ్మలు మాత్రమే తొలగించామని.. ఎక్కడా కూడా చెట్లను పూర్తిగా తొలగించలేదని పేర్కొన్నారు. త్వరలోనే అమలాపురం నుంచి ముఖ్యమైన ప్రాంతాలకు ఎసి స్లీపర్ బస్సులు నడిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్‌టిసి ఆర్ఎం ఆర్ విఎస్.నాగేశ్వరరావు, డిపో మేనేజర్ సత్యనారాయణమూర్తి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మురళీధర్

జెవివి ఆధ్వర్యంలో తీర ప్రాంతసంరక్షణపై సదస్సు

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక ఎంప్లాయీస్ హోమ్‌లో ఆదివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పర్యావరణ రాష్ట్ర సదస్సు జరిగింది. మొదట తొండంగి జీవశాస్త్ర సహాయోపాధ్యాయుడు, పర్యావరణ వేత్త కెవికె.మహేశ్వరరావు 'తీరప్రాంత సంరక్షణ, అరుదైన జీవ జాతులు' అనే అంశంపై అవగాహనా ఉపన్యాసం చేశారు. తీరప్రాంత ధ్వంసం వల్ల కొన్ని జీవ జాతులు అంతమవుతున్నాయని, దీని వల్ల జీవవైవిధ్యం, పర్యావరణం దెబ్బతి ంటున్నాయని అన్నారు. జె వివి కార్యకర్తలు తీరప్రాంతం, జీవ జాతుల రక్షణకు అవగాహన కల్పించాలని మాట్లాడారు. అనంతరం బిఎస్ ఎన్ఎల్ రిటైర్డ్ సబ్ డివిజనల్ ఇంజినీర్, పర్యావరణవేత్త కె.మత్యుంజయ రావు 'అడుగంటుతున్న జలం - ప్రమాదంలో భూగోళం-తక్షణ కర్తవ్యం' అను అంశంపై మాట్లాడారు. ప్రకతి సిద్ధంగా లభించే నీరు పెరుగుతున్న జనాభాకు సరిపోదన్నారు. ఈ కారణంగా నీటిని సంరక్షించాలని, ఉప్పునీటినీ నిర్లవణీకరణ చేయాలని, కలుషిత నీటిని శుభ్రపరచి భావితరాల నీటి అవసరాన్ని తీర్చాలన్నారు. ఈ అంశాలపై జెవివి కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పిస్తే ప్రభుత్వాలను డిమాండ్ చేసి ప్రజలు మానవ భావి తరాలకు భవిష్యత్తును అందిస్తారాన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర పర్యావరణ కన్వీనర్ కెవివి. సత్యనారాయణ సారథ్యంలో జన విజ్ఞాన వేదిక కోనసీమ జిల్లా శాఖ నిర్వహించింది. కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.మురళీధర్, రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు డా.చల్లా రవికుమార్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డా.స్టాలిన్, జిల్లా అధ్యక్షుడు జె.సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు కృష్ణసాయి, జిల్లా కార్యదర్శి జి.స్వామి ప్రసాద్, యు.టీ.ఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్.కేశవరావు, జిల్లా కోశాధికారి త్రినాథ్ కుమార్, యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎం.వెంకటేశ్వర రావు, బేతినీడి శ్రీనివాసరావు, సత్య సాయి జిల్లా రామాంజనేయులు, పశ్చిమగోదావరి జిల్లా మల్లుల శ్రీనివాసరావు, అజయ్ కుమార్, బాపట్ల జిల్లా కోట్ల వెంకటేశ్వరరెడ్డి, జిల్లా చెకుముకి కన్వీనర్ ఎన్ అబ్బులు, ముమ్మిడివరం డా.రాంప్రసాద్, అల్లవరం బి.ఎస్.శివ కుమార్, అంబాజీపేట పితాని రాంబాబు, ఐనవిల్లి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన ట్రస్టుకు విరాళాలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులకు అన్నదాన నిర్వహించేందుకు అన్నదాన ట్రస్ట్ కు ఆదివారం విరాళాలు వెల్లువెత్తాయి. రాజమహేంద్రవరానికి చెందిన తెలిదేవర నాగ శ్రీవత్స రూ.1 లక్ష, సందీప్ శాంతి రూ.10 వేల.116, ఉల్లంపర్రు కి చెందిన ఎం.రఘు రాంబాబు,భాగ్యలక్ష్మి దంపతులు రూ.10 వేలు, గుంటూరుకు చెందిన పి.నాగ వెంకట మహేష్, హరిణి దంపతులు రూ.11, 116, నర్సీపట్నం కి చెందిన జె.వెంకట రాజ్ కుమార్, రమ్య దంపతులు రూ.10,116, సురపు రానికి చెందిన వి.శ్రీను, మహాలక్ష్మి దంప తులు రూ.10,116, యనమలకుదురుకు చెందిన డి.రామ కిషోర్, రుక్మిణి దంపతులు రూ.10,116, కోరుమిల్లి కి చెందిన ఎం.రామారావు, లక్ష్మీపార్వతి దంపతులు రూ.10,116 విరాళంగా అందించారు వీరికి అర్చక బృందం స్వామివారి దర్శనం చేయించారు. దాతలకు ఆలయ ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఇఒ ముదు నూరు సత్యనారాయణ రాజు స్వామివారి చిత్రపటాలను అందించారు.

సాయం అందజేస్తున్న సభ్యులు

టెక్నీషియన్‌కు రూ.55 వేల సాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న మొబైల్ టెక్నీషియన్ ఎం.విజయ్ కుమార్‌కు మొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ తరపున ఆదివారం రూ.55 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన కోలుకునేంతవరకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు అసోసియేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డి.సురేష్‌బాబు, సిహెచ్.పాపారావు, బుజ్జి, కోశాధికారి ఇస్మాయిల్, నారాయణ, శేఖర్, నాని, రామకృష్ణ, రూప, శరత్, అడ్డూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

45 శాతం వరి నాట్లు పూర్తి

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలో ఇప్పటికీ ఖరీఫ్ సీజన్‌కు 3,456 ఎకరాల్లో వరి నాట్లు పూర్తయ్యాయని వ్యవసాయ శాఖ అధికారి సద్గురు మూర్తి తెలిపారు. ఇంకా 55 శాతం వరి పంట నాట్లు వేయాల్సి ఉందన్నారు. వరి నాట్లు వేసే రైతులకు ఆయన పలు సూచనలు చేశారు. నారుమడిలో జింకు లోపం ఉంటే అనగా పసుపు పచ్చగా, ఆకులు పెలుసుగా ఉంటే 12 శాతం చిలేటెడ్, జింకు కేజి యూరియాతో కలిపి పిచికారీ చేయాలన్నారు. రుతుపవనాల ఆలస్యం వల్ల వర్షాలు లేక నాట్లు ఆలస్య అయ్యాయని కురుస్తున్న వర్షాల వల్ల నాట్లు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఇంకా నారుమడి వేయని రైతులు ఇక వెదజల్లుకు మొగ్గ చూపాలని సూచించారు.

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - ఆలమూరు

క్రికెట్ కిట్లు అందజేస్తున్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని కొత్తపేట శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రంలో ఆదివారం గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమ పథకాల లబ్ధి వివరాలతో కూడిన పత్రాలను అందజేశారు. సమస్యల పరిష్కార దిశగా అధికారులు ముందుకు సాగాలన్నారు. అనంతరం స్థానిక యువతకి రూ.20 వేలవ్యయంతో స్థానిక సిహెచ్‌సి ఛైర్మన్ చల్లా మునీశ్వరమ్మ కుటుంబ సభ్యులు సమకూర్చిన క్రికెట్ కిట్‌లను ఎంఎల్ఎ జగ్గిరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, వైసిపి గ్రామ అధ్యక్షుడు రావాడ సత్తిబాబు, నేతలు నాంద్ర నాగమోహన్ రెడ్డి, తోరాటి రాంబాబు తదిరులు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - తాళ్లరేవు

చొల్లంగి పేటలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 5వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు మిగిలి ఉన్న సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పి.పద్మావతి తెలిపారు. దామాషా ప్రకారం ఐదవ తరగతికి సంబంధించి 32 సీట్లు, ఇంటర్మీడియట్ సిఇసి, హెచ్ఇసిలకు 58 సీట్లు ఉన్నట్టు తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం టెన్త్ మొదటిసారి ఉత్తీర్ణులైన వారు మాత్రమే అర్హులన్నారు.

25న కోనసీమ కుమ్మరి శాలివాహన జిల్లా సమావేశం

ప్రజాశక్తి-అంబాజీపేట

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయి శాలివాహన సమావేశం మాచవరం కుమ్మరి శాలివాహన భవనం నందు ఈనెల 25న మధ్యాహ్నం రెండు గంటలకు ఏర్పాటు చేసినట్లు నిర్వాహక కమిటీ ఆదివారం తెలిపింది. ప్రధాన అంశాలపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశమునకు 22 మండలాల ఉన్న కుమ్మరి శాలివాహనులు అందరూ విచ్చేసి జయప్రదం చేయాలని కమిటీ కోరింది.

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

ప్రజాశక్తి రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని కుడుపూరు గ్రామ మాజీ సర్పంచ్ పితాని నాగేంద్ర వెంకటరమణమూర్తి ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, నలుగురు సంతానం ఉన్నారు. కుడుపూరు గ్రామ సర్పంచ్‌గా ఆయన 2007 నుంచి 2012 వరకు సేవలందించారు. ఆయన మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

వెంకటమరణ(ఫైల్)

CHANGE OF NAME

I, SEEMAKURTY VENKATA ANNAPURNA NAGA RATNASRI, W/O, Paparao. D.no 27-6-9, Vaddadi Vari Line, Temple Street, Kakinada, As per Aadhar bearing No: 332113958391 the name was Seemakurty Venkata Annapurna Naga Ratnasri. But in my Passport Bearing No: K2759335 it was Seemakurty Venkata Annpoorna Naga Ratnasri after my marriage name with changed to Seemakurty Venkata Annapurna Naga Ratna Sri.

యానాం వార్తలు

అభ్యర్థులతో మాట్లాడుతున్న విద్యాశాఖ అధికారి లక్ష్మణ ప్రవీణ్

యుడిసి పరీక్షకు 253 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి వ్యాప్తంగా 116 యుడిసి పోస్టుల భర్తీ కోసం ఆదివారం నిర్వహించిన రాత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మొత్తం ఎనిమిది పరీక్ష కేంద్రాలలో 2,122 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవ్వాల్సి ఉండగా 1,869 మంది మాత్రమే హాజరయ్యారని ఎగ్జామినేషన్ రీజనల్ అధికారి, ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి తెలిపారు. 253 మంది పరీక్షకు గైరాజరయ్యారన్నారు. పరీక్షా సెంటర్లలో ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ముగిసిందన్నారు.

పూర్తిగా మునిగిపోయిన పుష్కర ఘాట్

పెరుగుతున్న వరద తీవ్రత

ప్రజాశక్తి - యానాం

యానాంలో వరద తీవ్రత క్రమంగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు భారీగా వరద నీరు ధవళేశ్వరం బ్యారేజీకి వచ్చి చేరుతోంది. దీంతో వరద నీటిని భారీగా సముద్రంలోకి వదులుతున్నారు. అందువల్ల గౌతమి గోదావరి ఉధతంగా ప్రవహిస్తోంది. యానాం బీచ్ వద్ద గోదావరి వరద నీటి తాకిడి పెరిగి పుష్కర ఘాట్, పర్యాటక బోట్ హౌస్ నీట మునిగిగాయి. మత్స్యకారులను, లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

చూపు కోల్పోయిన యువతికి చేయూత

ప్రజాశక్తి - యానాం

కంటి చూపు కోల్పోయిన ఒక యువతికి సావిత్రి నగర్ యువత చేయూతనిచ్చారు. ఐ.పోలవరం మండలం భైరవపాలెం గ్రామానికి చెందిన అంకాడి నాగూరికి పూర్తిగా కంటిచూపు కోల్పోవడంతో సావిత్రి నగర్ యువత ఆధ్వర్యంలో యువత అధ్యక్షులు మల్లాడి రాజు ద్వారా రూ.పది వేల సాయం అందించారు. మల్లాడి రాజు మాట్లాడుతూ కేవలం సోషల్ మీడియాలో చూసి ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగాడి శ్రీనివాస్, బొమ్మిడి కామేశ్వరరావు, పాలెపు వీరబాబు, పాలెపు నాగరాజు పాల్గొన్నారు.

బాధితులకు సాయం అందిస్తున్న సత్తిబాబు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - యానాం

దరియాలతిప్ప, నూకాలమ్మ గుడి సమీపంలో గుర్రం వెంకటరమణ తాటాకిల్లు, సామాగ్రి పూర్తిగా కాలిపోవడంతో పలువురు ఆదివారం సాయం అందించారు. ఆంధ్రప్రదేశ్ బిసి సేన జెఎసి జనరల్ సెక్రెటరీ మల్లాడి సత్తిబాబు తమ వంతు సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. అధికారులతో మాట్లాడి మరింత సాయం అందేలా చేస్తామని కుటుంబానికి హామీ ఇచ్చారు.

ఎంఎల్ఎ అశోక్‌తో మాట్లాడుతున్న నాయుడు

ఎంఎల్ఎ అశోక్‌కు నాయుడు పరామర్శ

ప్రజాశక్తి - యానాం

ఇటీవల కాలుకు శాస్త్ర చికిత్స చేయించుకున్న యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌ను రీజెన్సీ సంస్థల అధినేత జిఎన్.నాయుడు ఆదివారం పరామర్శించారు. ఆదివారం స్థానిక గోపాల్ నగర్‌లోని ఎంఎల్ఎ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం యానాంకి సంబంధించి పలు విషయాలను చర్చించారు.

ఫ్యాషన్ డిజైన్ శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - యానాం

స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ గవర్నమెంట్ ఐటిఐ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఫ్యాషన్ డిజైన్ అండ్ టెక్నాలజీ ట్రేడ్ లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ చింతపల్లి కష్ణ సుధాకర్ తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 28 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9491441164 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

ప్రకటన

నా క్లయింటు తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి, ఆల్కాట్ గార్డెన్స్, డో.నెం. 2-4-6/2, కాపురస్తులు ప్రస్తుత నివాసం, హైద్రాబాద్, ఫ్లాట్ నెం.27, 2వ అంతస్తు, ఆనంద్ నగర్ కాలనీ, న్యూబోయినపల్లి, **శ్రీ మేదూరి మహేష్, తండ్రి: లేటు సూర్యారావు** గారు నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు తెలియజేయునది. నా క్లయింటు యొక్క **ఒరిజినల్ వీలునామా నెం. 383/2002, BK-III తేదీ 26-10-2002** రిజిష్టరు కాబడిన వీలునామా ఒరిజినల్ నా క్లయింటు తన ఇంటిని రీమోడలింగ్ చేసుకొంటున్న సమయంలో పోయినది. కావున పైన తెలిపిన ఒరిజినల్ వీలునామాపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు ఉన్న ఎడల స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని 3 రోజులలో అభ్యంతరములు తెలుపగలరు. లేని ఎడల ఏవిధమైన అభ్యంతరములు లేని విధంగా స్వీకరించబడును.

మారెం రోశయ్య చంద్ర
మారెం శ్రీనివాసరావు
అడ్వకేట్స్, దివాన్ చెరువు, రాజమండ్రి.
సెల్: 98851 10900, 98491 79115